# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 10 - నవంబర్ - 2024 : పేజీలు 8




## రాష్ట్ర గవర్నర్‌తో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చ



**అనంతపురం నవంబర్ 09 మనంన్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోయే ముందు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బడ్జెట్ రూపకల్పన, ప్రభుత్వం ప్రాధాన్యతలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర గవర్నర్ కు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. ఈ అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు. పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి ఇళ్లకు సోలార్



- సూర్యఘర్ పథకం అమలులో 'అనంత'కు జిల్లాను దేశంలోనే మొదటి స్థానం నిలబెట్టాలి
- వినియోగదారులు పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- రూఫ్ టాప్ చేయించుకోండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 09 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలో వర్షపాతం, మేఘాలు తక్కువని, ఎండ విపరీతంగా ఉంటుందని, ఈ ప్రయోజనాన్ని ఉపయోగించు కోవాలన్నారు. ఆగస్టు 6వ తేదీన జరిగిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పీఎం సూర్యఘర్ గురించి చెప్పారని,

మిగతా 2లో

*ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో అనంతపురం జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం నగరంలోని జెఎన్టీయు రోడ్ లో ఉన్న ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ప్రధానమంత్రి సూర్యఘర్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ఎంతో మంచి పథకం అని, దీని ద్వారా రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోండి.. విద్యుత్ బిల్లు తగ్గించుకోవాలన్నారు.*



## అంతా మా ఇష్టం...!

- 'ఓపి' క లేదు
- రోగుల పడిగాపులు
- అందని వైద్య సేవలు



**ముదిగుబ్బ నవంబర్ 9, మనంన్యూస్ :** అంతా మా ఇష్టం... మేము ఎప్పుడొస్తే అప్పుడే వైద్య సేవలు..అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు ఇక్కడి వైద్యులు, సిబ్బంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని ప్రతి పిహెచ్ సి ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల దాకా పని చేయాల్సి ఉంటుంది. అత్యవసర వేళల్లో 24 గంటలూ పనిచేయాల్సి ఉంది. అయితే ఇక్కడ మాత్రం అలాంటి సేవలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఆదివారం అయితే మాత్రం ఓపీ సేవలు మినహాయింపు ఉన్నప్పటికీ అత్యవసర వైద్య సేవలు మాత్రం కొనసాగుతాయి. కాగా ఆసుపత్రిలో విధులు నిర్వహించే కొందరు డాక్టర్లు, కొంతమంది సిబ్బంది సరైన పని వేళలు పాటించడం లేదని పలువురు రోగులువాపోతున్నారు.కొన్ని వేళల్లో హడావుడిగా, ఆలస్యంగా వచ్చి అప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో వైద్యం కోసం గంటల తరబడి వైద్య సేవల కోసం నిరీక్షించాల్సి వస్తోందని పలువురు వ్యాధిగ్రస్తులు వాపోతున్నారు. ప్రతి నెలా 9 వ తేదీన గర్భవతులకు ప్రత్యేక వైద్య సేవలు,అలాగేప్రతిమంగళవారం రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక సమయంకేటాయించి వైద్య సేవలు అందించాల్సి ఉంది. ప్రతి రోజూ ఓపికి 100 నుండి 150 మంది దాకా రోగులు ఇక్కడికి వస్తుంటారు. ఇదిలావుండగా శనివారం కూడా ఓపి చాలా ఆలస్యంగా మొదలయ్యింది. డాక్టర్లు, సిబ్బంది కోసం

మిగతా 2లో



## సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయండి

▪ పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన ▪ తన స్వగ్రామం వెంకటాపురంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**రామగిరి, నవంబర్ 9 మనంన్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులతో దగ్గరుండి సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. ఇప్పటికే మనకు ఓటు వేసిన వారి వద్దకు వెళ్లి

మిగతా 2లో

## రోడ్డు నిర్మాణంకి శంకుస్థాపన

మండల పరిధిలోని హులికల్లు, కదలూరు, మలికేతి గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రోగ్రామింగ్ ఇనాగరేషన్ కార్యక్రమంలో భాగంగా నూతన రోడ్డు నిర్మాణానికై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతుల మీదుగా ఆయా గ్రామాల్లో భూమి పూజ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కొరకై రోడ్ల నిర్మాణం కొరకు మలికేతి గ్రామంలో కో 1.15 లక్షల రూపాయలు, హులికల్లు 85 లక్షలు,కాదలూరు 3.20 లక్షలు నిధులు రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పక్షపాతి రైతుల పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని , ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వం రెన్యువల్ చేసుకోవాలని తెలియజేశారు.



**డి.హీరేహాళ్ నవంబర్ 9 మనంన్యూస్ :** గత ఐదు సంవత్సరాలు వైసిపి పార్టీ నాయకులు కరోనా సమయం లో మొండి మల్లికార్జున మొండి నాగరాజు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తుండగా కేసులు పెట్టారని ఆయన గుర్తు చేశారు.తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు జైలుకి పోయి కేసులు పెట్టించుకుని వెనక్కు తగ్గుకోకుండా పార్టీ కొరకు ముందుకొచ్చి పార్టీని గెలిపించుకోవడానికి చేసిన కృషిని గుర్తుపెట్టుకున్నామని ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.ఈసభ్యత్వం చేసుకోవడం వల్ల కష్టపడిన కార్యకర్తలు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ అయిన సభ్యత్వం

మిగతా 2లో

# అంతా మా ఇష్టం...!

చాలా మంది రోగులు ఇక్కడికి వచ్చి పడిగాపులు గాయాల్సిన దుస్థితి ఏర్పడింది. సుమారు గంటన్నర అనంతరం మళ్ళీ డాక్టర్లు, సిబ్బంది రావడంతో ఓపి ఆలస్యంగా మొదలయ్యింది. కనీసం ఓపి చీటీలు కూడా రాయడానికి ఎవరూ లేరని ఇక్కడికి వైద్యం కోసం వచ్చిన బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా రెండో శనివారం కావడంతో వారికి కొందరు ఉద్యోగులకు సెలవు ఉందని, ఈ రోజు వాళ్ళు డ్యూటీకి రారని చెబుతున్నారని రోగులు అంటున్నారు. దీంతో చాలామంది బాధిత రోగులు పడి గాపులు గాయలేక వెనుదిరిగి పోయారని పలువురు బాధితులు ఏకరువు పెట్టారు. ఆసుపత్రి ఉద్యోగులు ఉదయం ఆలస్యంగా వచ్చినా బయోమెట్రిక్ వేసి మధ్యాహ్నం త్వరగా వెళ్ళిపోతారనే విమర్శలు కూడా లేకపోలేదు. మధ్యాహ్నం తర్వాత ఇక్కడ ఎవరూ ఉండరని, ఇక్కడ అంతా మా ఇష్టం అనే విధంగా వున్నారని పలువురు రోగులు చెబుతున్నారు.

## సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయండి

టీడీపీ చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. అలాగే సభ్యత్వ నమోదు తీసుకుంటే 5లక్షల వరకు బీమా సౌకర్యం, ఎవరైనా అనుకోకుండా మరణిస్తే మట్టి ఖర్చులకు పదివేలు, కుటుంబ పెద్దకు ఇబ్బంది కలిగితే వారి పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ ట్రస్టు తీసుకుంటుందన్న అంశాల గురించి వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంటే సమాజంలో ఒక గౌరవం ఉందన్నారు. మనం అనుకున్న లక్ష్యం చేరుకునే విధంగా సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని సునీత అన్నారు.

## అహుడా ఛైర్మన్ టిసి వరుణ్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మెన్ పూల నాగరాజులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

**అనంతపురం నవంబర్ 09 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం– హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ స్థానాన్ని దక్కించుకున్న టీసీ వరుణ్ కు, ఆర్టీసీ రీజినల్ ఛైర్మెన్ పదవిని పొందిన పూల నాగరాజులకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కూటమి ప్రభుత్వం ఏపీలో 59 మందికి నామినేటెడ్ పద వులను ప్రకటించింది. ఇందులో భాగంగానే అనం తపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు టీసీ వరుణ్ కు అహుడా ఛైర్మన్ పదవి దక్కింది. దీనిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేస్తూ.. ప్రజల పక్షాన నిలబడిన వరుణ్ కు మంచి గుర్తింపు దక్కిందన్నారు. ఎన్నికల్లో కూడా తన గెలుపుకు వరుణ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. మంచి మనిషి, ప్రజల పక్షాన నిలబడే తత్వం ఉన్న వరుణ్ అహుడా పదవికి వన్నె తెచ్చే విధంగాపనిచేస్తారనిదగ్గుపాటిఆకాంక్షించారు. మరోవైపు రాయదుర్గం ప్రాంతానికి చెందిన టి.డి.పి నేత జడ్పీ మాజీ ఛైర్మన్ పూల నాగరాజుకు ఆర్టీసీ రీజనల్ ఛైర్ పర్సన్ పదవి రావడంపై దగ్గుపాటి సంతోషం వ్యక్తం చేశారు. పార్టీకోసంసుదీర్ఘకాలంగాపని చేస్తున్న పూల నాగరాజు సేవల్ని ముఖ్య మంత్రి చంద్రబాబు గుర్తించి మంచి పదవి ఇచ్చారన్నారు. ఆయన ఆర్టీసీకి మెరుగైన సేవలు అందిస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అహుడా ఛైర్మన్ టీసీ వరణ్‌కు శుభాకాంక్షలు



**అనంతపురం, నవంబర్ 9 మనంన్యూస్ :** అహుడా ఛైర్మన్‌గా నియమి తుల్కెన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టీసీ వరుణ్ కు జనసేన పార్టీ నాయకులు పవనిజం రాజు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీని అనంత జిల్లాలో ముందుండి నడిపించిన వరుణ్‌కు ఈ పదవి రావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఇలాంటి మరిన్ని ఉన్నత పదవులు వరుణన్న అధిరోహించాలని రాజు ఆకాంక్షించారు.

## అహుడా ఛైర్మన్‌గా టి. సి.వరుణ్ నియామకం



**అనంతపురం నవంబర్ 09 మనంన్యూస్ :** అనంతపురం –హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సంస్థ ఛైర్మెన్‌గా అనంతపురంకు చెందిన జనసేన పార్టీ నేత టిసి వరుణ్ నియమితులయ్యారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా59మందికినామినేటెడ్ పదవులను ప్రక టించింది.ఇందులోభాగంగాఅనంత పురం నగరానికి చెందిన జనసేన పార్టీ నాయకులు టి.సి.వరుణ్‌కునామినేటెడ్ పదవి దక్కింది.ఆయనకుఅహుడాసంస్థ ఛైర్మెన్ పదవిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులుజారీచేసింది.దీనితోజనసేన నాయకులు కార్యకర్తలుహర్షం వ్యక్తం చేశా రు. పలువురునాయకులుఆయనఇంటికివెళ్లిపుష్పగుచ్ఛములతో అభినందించారు.

# అపార్‌తో అనేక కష్టాలు

- అపార్ నమోదు కోసం విద్యార్థుల వివరాల నమోదులో తీవ్ర ఇబ్బందులు
- అధ్యాపకులలో, విద్యార్థులలో తీవ్ర ఆందోళన
- స్కూల్ రికార్డులు మార్చాలని విద్యాశాఖ ఉత్తర్వులు
- అపార్ ఐడి క్రియేట్ చేయడంలో సమన్వయ లోపంతో క్షేత్రస్థాయిలో సమస్యలు
- వైఎస్ఆర్ ఎస్‌యూ చంద్రశేఖర్ యాదవ్



**అనంతపురం, నవంబర్ 9 మనంన్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన టువంటి ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టరీ (అపార్) కార్డుల నమోదులో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థికి అపార్ కార్డు అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి సన్నాహాలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కేజీ నుంచి పీజీ వరకు చదివే ప్రతి విద్యార్థికి గుర్తింపు సంఖ్యను కేటాయిం చాలని, అందుకు సంబంధించిన వ్యవస్థని బలీకృతం చేయకుండా విద్యార్థులను వారి తల్లిదం డ్రులను, అధ్యాపకులను తీవ్ర ఇబ్బందులకు గురవుతూ నమోదు ప్రక్రియ జరుగుతోందన్నారు. వన్ నేషన్ వన్ స్టూడెంట్ నినాదంలో భాగంగా ఆధార్ కార్డు తరహాలో అపార్ ఐడిని క్రియేట్ చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను పట్టించుకోకుండా, అలాంటి వారి కోసం ప్రత్యామ్నాయ మార్గం ఏమీ ఏర్పాటు చేయకుండా, కూటమి ప్రభుత్వం వీరిని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అదే తరహాలో అపార్ నమోదు కోసం విద్యార్థుల ఆధార్లు మార్పులు చేయాల్సిందిపోయి స్కూల్ రికార్డులు మార్చడానికి విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. యుడైస్ గతంలో ఉందని, దాని మాదిరిగానే అపార్ అమలు సులభతరం చేయాలని, అయితే విద్యార్థులకు ప్రతి విషయం లోనూ స్కూల్ రికార్డును మాత్రమే ప్రమాణికంగా ఉంటుందని, అపార్ నమోదుకు పాఠశాల రికార్డులు మార్పు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం బాధాకరమన్నారు. విద్యార్థులు సులభతరం అయ్యేవిధంగా మంచి నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. సమాచార గోప్యత అనేది లేకుండా ఆధార్, అపార్ బ్యాంక్, అకౌంట్, పాన్కార్డు అన్ని లింక్ అయి ఉంటాయన్నారు. అపారు వివరాలు సేకరించే ఏజెన్సీ ఎవరికైనావిక్రయిస్తేవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, అపార్ కార్డులో విద్యార్థి పేరు పుట్టిన తేదీ, లింగం, ఫోటో, క్యూఆర్ కోడ్, 12 అంకల గుర్తింపు సంఖ్య ఉంటుందని, అయితే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే మాత్రం విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, లింగం ,ఫోటో, క్యూఆర్ కోడ్ 12వ అంకెల గుర్తింపు సంకేతం పాటు ఆ విద్యార్థి మార్కులు, గ్రేడ్లు, ఉపకార వేతన వివరాలు, అవార్డులు, డిగ్రీలు, క్రీడలు ఇతర అంశాలలో సాధించిన విజయాలతో పాటు విద్యా సంబంధిత వివరాలన్నీ తెలిసి పోతా యన్నారు. దీనిని మిగతావారు డేటా చౌర్యానికి పాల్పడే అవకాశాలు ఉన్నాయని, మరోవైపు విద్యార్థుల ఆధార్ సమస్యలు పరిష్కరించేందుకు ఇటీవల అక్టోబర్ 22 నుంచి 25 వరకు ఆధార్ కేంద్రం నిర్వహించారన్నారు. ఈ కేంద్రాలలో కేవలం ఫోన్ నెంబరు అప్డేట్ వంటి చిన్న చిన్న సమస్యలను మాత్రమే కరెక్షన్ చేస్తున్నారని, తండ్రి పేరు, పుట్టినరోజు వివరాల్లో తప్పులు ఉంటే కరెక్షన్ చేసేందుకు బర్త్ సర్టిఫికెట్లు అడుగు తున్నారన్నారు. దీంతో బర్త్ సర్టిఫికెట్లు లేని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బర్త్ సర్టిఫికెట్లు ఇప్పటికిప్పుడు పొందేందుకు అవకాశం కూడా లేదు దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆస్పత్రిలో జన్మించిన వారికి బర్త్ సర్టిఫికెట్ల సమస్య పెద్దగా ఉండడం లేదు కానీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల వద్ద పుట్టిన వారికి ఈ పుట్టినరోజు ధ్రువపత్రం సమస్య వస్తుందన్నారు. నిరక్షరాస్యత వల్ల బర్త్ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకోకపోవటమే ఇందుకు కారణమని, ఈ నేపథ్యంలో అపార్లో నమోదు చేసే ముందు ఆధార్ కార్డులో స్కూలు అడ్మినిస్ట్రేషన్ రిజిస్టర్లు వివరాలు కూడా సరిగా పొందుపరచకుండా ఉండడం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు, అధ్యాపకులకు పరిష్కార మార్గంతో అధికారుల సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు నిర్మాణంకి శంకుస్థాపన

ద్వారా యాక్సిడెంట్లు అయితే ఐదు లక్షలు సహజ మరణం చెందితే లక్ష రూపాయలు వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉండి అందిస్తామని ఆయన తెలిపారు. కష్టపడి గ్రామాలలో సభ్యత్వం నమోదు చేస్తే నియోజకవర్గానికి మంచి పేరు వస్తుందని గ్రామాల్లో గౌరవం పెరుగుతుందని తెలియజేశారు నియోజకవర్గంలో 70 వేల సభ్యత్వాన్ని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియ జేశారన్నారు వెనకబడితే లక్ష్యం చేరుకోలేమన్నారు పట్టణంలో ఏ కార్యక్రమం జరిగిన ఇదే హాల్ మండలం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసే వారిని ఆయన తెలిపారు ఉమ్మడి అనంతపురం జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎక్కడలేని విధంగా 47 వేల మెజారిటీని ఇచ్చిన రాయదుర్గం నియోజకవర్గం కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నేను ఎక్కడ ఉన్నా నా హృదయంలో ఉంటారని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నాగలరాజు క్లస్టర్ ఇంచార్జ్ కాద లూరు మోహన్ రెడ్డి లాయర్ రామకృష్ణ ఆనందరెడ్డి వెంకటరెడ్డి సదాశివరెడ్డి మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు ఎంపీటీసీ మురిడి గంగాధర సర్పంచ్ రుద్రేశ్ శ్రీరాములు పులకుర్తి సర్పంచ్ దోనెప్ప కళ్లెం తిప్పేస్వామి ఓబులాపురం నాయకులు తాయప్ప బించబసప్ప మాజీ సర్పంచ్ వెంకటేశులు దుర్గన్న నాగలాపురం గోవిందు మల్లీ గౌడ తిమ్మయ్య వెంకటేశులు దేవేంద్ర మల్లి కే తి మరి స్వామి గోవిందు చర్లపల్లి వేమరెడ్డి మల్లి గౌడ సోమలాపురం రాజశేఖర్ భీమ లింగ శంకర్ మురళి చెన్న వీర హీరే హాల్ శెట్టి తిప్పేస్వామి కనికిరి వన్నూరు స్వామి గంట హనుమంతు సురేష్ సెట్టూరు విజయ్ బోయ నాగ మల్పనగుడి ఉమేష్ దుర్గన్న కృష్ణ తిమ్మప్ప సిద్దాపురం మారన్న రాజశేఖర గౌవిసిద్ద నాయకులు అధికారులు సచివాల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరి ఇళ్లకు సోలార్

జిల్లాలో సూర్యరశ్మికిరణ శక్తిని, సోలార్ శక్తిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం అమలులో రాష్ట్రంలోనే జిల్లాను మొట్టమొదటి స్థానంలో నిలపాలని, దేశంలో కూడా నెంబర్ వన్ స్థానంలో నిలబట్టేందుకు కృషి చేయాలన్నారు. అధికా రులు, బ్యాంకర్లు, విద్యుత్తు వినియోగదారులు ఈ పథకం అమలులో ఎంత ముఖ్యమని, నగరంలో మూడు లక్షల జనాభా ఉంటే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, 32 మండలాలలో అన్నిచోట్ల ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఇళ్లలో సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని, జిల్లాలో క్యాంపెయిన్ మోడ్‌లో ఈ పథకాన్ని సంపూర్ణంగా చేపట్టాలన్నారు.ప్రభుత్వపథకాలనుసంతృప్తికరస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, పథకాల ద్వారా లబ్ధిదారులు లాభాలు పొందాలంటే అధికారులు, బ్యాంకర్లు కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగి ఉం డాలని, 100 శాతం పథకాల లబ్ధి ప్రతి ఒక్కరికి చేకూర్చాలన్నారు. జిల్లాలో పవర్ గ్రిడ్, సోలార్ పార్క్ లు రాబోతున్నాయన్నారు. జిల్లాలో రెండు అం శాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అందులో జిల్లాలో పడిన ప్రతి ఒక్క చుక్కనీరు అక్కడే ఇంకిపోయేలా చూడాలని, జిల్లాపై పడ్డ ప్రతి సూర్యకిరణాన్ని ఉపయోగించు కోవాలన్నారు. పీఎం సూర్యఘర్ మేళా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అన్ని వివరాలు తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి గౌతమ బుద్ధుని విగ్రహాన్ని అందజేసి ఎస్‌ఈలు, అధికారులు సన్మానించారు. అక్కడే ఏర్పాటుచేసిన సోలార్ రూఫ్ టాప్ కౌంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ సంపత్ కుమార్, ట్రాన్స్కో ఎస్‌ఈ వరప్రసాద్,ఈఈలుజేవిరమేష్, రాజశేఖర్, శేషాద్రి శేఖర్, ప్రసాద్, బ్యాంకర్లు, విద్యుత్, ట్రాన్స్కో అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, పాల్గొన్నారు.



## 21వ అఖిలభారత పశుగణన తనిఖీ



**బెలుగుప్ప నవంబర్ 9 మనంన్యూస్** : బెలుగుప్ప మండల పరిధిలోని నరసాపురం,ఎర్రగుడి, సిర్పి గ్రామాల్లో పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ పర్యటించి 21వ అఖిల భారత పశుగణన తనిఖీ చేయడం జరిగింది. పశు గణన చేసే అధికారులు పశువుల జాతులు, వయస్సు తప్పులు లేకుండా సరిగా గుర్తించి రాయాలన్నారు.ప్రతిరోజు కనీసం 20 గృహాలు సర్వే చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి గృహాన్ని సందర్శించి సరైన సమాచారం సేకరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఎర్రి స్వామి,సుదర్శన్ పాల్గొన్నారు.

## 400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం



**బెలుగుప్ప నవంబర్ 9 మనంన్యూస్** : మండల పరిధి లోని బుది వర్తి గ్రామ పరిసర ప్రాంతం నందు వండడానికి సిద్ధంగా వున్న నాటు సారా ఊట ను ధ్వంసం చేసినట్లు బె లుగుప్ప ఎస్ఐ శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుది వర్తి గ్రామ శివారులో 400 లీటర్ల ఊట ఉన్నట్లు తమకు సమాసరం వచ్చిందని వెంటనే వెళ్లి తమ సిబ్బందితో దాడి చేశామన్నారు.కానీ అక్కడ ఎవరూ కనపడ లేదన్నారు.కేసు నమోదు చేసి ముద్దయి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నామన్నారు.మండలం లో ఎవరైనా నాటు సారా తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్ రవి కూడా పాల్గొన్నారు.

# ఎన్నికల స్పెషల్ క్యాంప్‌కు ఖచ్చితంగా హాజరు కావాలి

తహశీల్దార్ షర్మిల



**బెలుగుప్ప నవంబర్ 9 మనంన్యూస్:** ఎన్నికల స్పెషల్ క్యాంపు కు బిఎల్ ఓలుఖచ్చితంగా హాజరు కావాలని తాసిల్దార్ షర్మిల పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి అదేవిధంగా ఉరవకొండ ఈ ఆర్ ఓ ఆదేశాల మేరకు బూతులు అధికారులు అందరూ శనివారం ఆదివారం వారి వారి పోలింగ్ కేంద్రాల యందు ఉండాలన్నారు. అంతేకాకుండా ఫారం 6, ఫారం 7, ఫారం 8 అదేవిధంగా డార్ట్ రూల్స్ తీసుకుని ఉండవలెనని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రంలో హాజరైన ఫోటోలను ఈ గ్రూపు కు పంప వలెనని ఆమె తెలిపారు. ఎన్నికలు స్పెషల్ క్యాంపు లకు హాజరు కాని యెడల ఎన్నికల చట్టం మేరకు మీపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఉన్నతాధికారులు ఎప్పుడైనా మండలానికి పర్యవేక్షణకు వస్తారని ఆమె తెలిపారు. కావున అందుకు సంబంధించినవారుఖచ్చితంగావిధులకు హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

## అనారోగ్యంతో రాముల గుడి పూజారి మృతి

40 సంవత్సరాలుగా పూజారి వృత్తి



**బెలుగుప్ప నవంబర్ 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఆవులన్న గ్రామం నందు ఉన్న శ్రీ రాముల గుడి పూజారి అనంత పద్మనాభ రావు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గ్రామ స్తులు ఆ గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లా డుతూగత40 సంవత్సరాలుగా గ్రామంలో వున్నా శ్రీ రాముల గుడి పూజారిగా పనిచేస్తుండే వారిని వారు తెలిపారు. ఆ పూజారి ఉన్నపలంగా అనారోగ్యం పాలై మృతి చెందారని వారు తెలిపారు. మృతునికి భార్య ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. కూతురుకి వివాహం జరిగింది. ఉన్న ఒక్కగానొక్క కుమారుడుబుద్ధిమాంద్యుడు.ఆఅబ్బాయికి మాటలు రావడంలేదు. కావు నఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు తెలిపారు.

## క్రీడలు విజ్ఞానానికి దేహ దారుఢ్యానికి దోహదం



**హిందూపురం రూరల్ నవంబర్ 9 మనంన్యూస్** : స్థానిక మండల పరిధి లోని పెద్దగుడ్డంపల్లి గ్రామంలో ఉపోదయ విద్యాసంస్థల నందు ఈ నెల 8 నుండి9వరకువిద్యార్థుల మధ్య పలురకాల ఆటల పోటీలు నిర్వహి స్తున్నామని కరస్పాండెంట్డాక్టర్శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి ఉషోదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీ శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆటలు వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించి దేహ దారుఢ్యానికెంతగానోఉపయోగపడతాయన్నారు. అంతే కాక విద్యపట్ల ఆసక్తి కలిగిస్తాయనిఅన్నారు.కార్యక్రమంలోఉషోదయవిద్యాసంస్థలఏజియం రవీం ద్రరెడ్డి,ప్రిన్సిపాల్‌కె.శివరామ్ ,ఏఓ అరుణకుమారి లక్ష్మి ఇతర ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలి



**రాప్తాడు, నవంబరు 9, మనంన్యూస్:** రాప్తాడు మండలంలోని యువతి యు వకులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని ప్రత్యేక అధికారి రమేష్‌రెడ్డి,తహసిల్దార్‌విజయకుమారి పిలుపు నిచ్చారు. శనివారం రాప్తాడులో నిర్వహించిన ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రత్యేక అధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకుపోలింగ్ కేంద్రాలలో ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. బి ఎల్ ఓ లు అందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించి ప్రజలు అందించిన రికార్డులను పరిశీలించి ఓటు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బి ఎల్ ఓ లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం నవంబర్ 9 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామంలో వాటర్ షెడ్ ద్వారా మంజూరైన ఫారంపాండు నిర్మాణానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రైతులకు అత్యంత ముఖ్యమైనది ఈ ఫారంపాండు ఫారంపాండుల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి వాటర్ షెడ్ ద్వారా రైతులకు అవసరమైన తార్పాళ్ళు స్ప్రేయర్లు వివిధ రకాల పనిముట్లు అందిస్తారని అందులో భాగంగా మొత్తం 6.36కోట్లు మంజూరు అయ్యాయి వచ్చే మార్చి నాటికి పనులు పూర్తయ్యేలా గ్రామ సర్పంచ్ నాయకులకు చెప్పడం జరిగింది ఫారంపాండులకు మూడు కోట్లతో పనిముట్లకు రెండు కోట్ల రూపాయలు మహిళా సంఘాల ద్వారా జీవనోపాదులకు 92 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని గత వైసీపీ ప్రభుత్వంలోకనీసం ఎలాంటి పనులు చేయకపోగా పూర్తిగాగోళ్ళగ్రామంలోసర్పంచ్ గ్రామ నాయకులు పోరాడి వాటర్ షెడ్ పనులు ప్రారంభానికి కృషి చేశారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

డిసిసి అధ్యక్షులకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల దిశ నిర్దేశం

**హిందూపురం టౌన్ నవంబర్ 9 మనంన్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ శర్మిల అధ్యక్షతన విజయవాడలో నవంబర్ 6 న అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల డీసీసీల అధ్యక్షుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ మీ మీ జిల్లాలలోప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. వారానికి ఒకటి రెండు సార్లు జిల్లా సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రజలను చైతన్యపరచాలనిపేర్కొన్నారు.ఈసమావేశంలో అనంతపురం డిసిసి అధ్యక్షులు శ్రీసత్యసాయిజిల్లాల డిసిసి అధ్యక్షులు యం యచ్ ఇనాయతుల్లా పాల్గొన్నారు.




# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి

**గుంతకల్లు నవంబర్ 09 మనంన్యూస్ :** ఏపీలో పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ,అనంత పురం జిల్లా డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసలి రెడ్డి గారి తిమ్మారెడ్డి మాజీ పిసిసి సభ్యులు గాలి మల్లికార్జున ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆలూరు రోడ్డు లో నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీలను తగ్గించాలని పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి ,గాలి మల్లికార్జున మాట్లాడుతూ వైసీపీ హయంలో 35 వేల కోట్లు ప్రజల నుంచి వసూలు చేశారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికే 17 వేల కోట్లు భారాన్ని ప్రజల పై మోపారని పేర్కొన్నారు. వైసీపీకి కూటమికి చంద్రబాబు ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. తెలంగాణలో 4.80 పైసలు యూనిట్ ధర ఉంటే.. ఆంధ్రలో యూనిట్ కి 6 రూపాయలు వసూలు చేస్తున్నారనితెలిపారు.ఇప్పుడుసర్దుబాటుచార్జీలు పేరుతో 40 శాతం అధికంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజలు మీకు ఓట్లు వేసింది వైసిపి మీద



వ్యతిరేకతతోనే ఇపుడు మీరు భారాన్ని మోపడం అన్యాయం అని పేర్కొన్నారు. ఇప్పటికేసూపర్‌సిక్స్అమలులోఫెయిల్ అయ్యారని అన్నారు. సంక్షేమ పథకాలు అనిచెప్పి..ఒకచేత్తో ఇస్తున్నారు. మరో చేత్తో వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలం నవాజ్, గుల్బారోష్ జిలాన్, బంటనహాళ్ మోహన్, గౌస్, కుల్లయ్య ,రహ మతుల్లా, ఖాదర్ వలీ, కోరి చంద్రశేఖర్, రాజశేఖర్ రెడ్డి, సాదిక్ ,రామ్ రెడ్డి ,చంద్ర ,శర్మాస్, జిలాన్ ,నబిరసూల్,ప్రసాద్,కే.శేఖర్,గాజులనరసింహాప్రసాద్తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనపరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేసిన ఆర్టీసీ డిపో మేనేజర్



**ధర్మవరం నవంబర్ 09 మనంన్యూస్ :** ధర్మవరం ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి కృషిచేసి, మంచి ప్రతిభ కనపరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు శనివారం డిపో మేనేజర్ సత్యనారాయణ అభినందిస్తూ నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ అక్టోబర్-2024 లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కండక్టర్లు, డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బందికి తన చేతుల మీదుగా నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.. ప్రతి ఒక్కరూ రాబోయే రోజులలో మరింత పోటీ తత్వముతో పనిచేసి, ఆర్టీసీ డిపోకు మంచి గుర్తింపు తేవాలని కోరారు.అంతేకాక ప్రయాణికులు పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ముఖ్యంగా కేఎంపిఎల్ పెంచి డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో 576977 కండక్టర్లు ఇరమై, నరసింహులు(576444)జి.వి.ఆర్. రెడ్డి (550140), నాగరాజు (408166) యన్. నరసింహులు(575754),డ్రైవర్లుపి. పోలేరప్ప (408421)వి. ఆంజనేయులు (577005) ఏ.ఏ. నారాయణ (408915)లున్నారు. కార్యక్ర మంలో ఆర్టీసీ ఉద్యోగులు శ్రీరాములు, జిపి. రెడ్డి, నాగశేఖర్, ఆదినారాయణ, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టిటిడి సభ్యులు రాజుకు ఘన సన్మానం

– మడకశిర జర్నలిస్టులు



**మడకశిర, నవంబర్ 09,మనంన్యూస్:** మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తిరుమలతిరుపతి దేవస్థానములు పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మడకశిరకు శనివారం తొలిసారిగా రావడంతో మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో మడకశిర జర్నలిస్టులు అద్వర్యంలో రాజుతో పాటు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలకు శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు, స్థానిక ప్రెస్ క్లబ్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మడకశిరకు చెందిన పాత్రికేయులు, టీవి చానళ్ళు రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పై శిక్షణ కార్యక్రమం

**బెలుగుప్ప నవంబర్ 9 మనంన్యూస్ :** వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్య అధికారులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి లు ఆశా కార్యకర్తలు సంయుక్తంగా గడప గడపకు వెళ్లి కుటుంబ సభ్యులకు, ప్రజలకు క్యాన్సర్ వ్యాధిఎలా వస్తుంది, వాటి లక్షణాలుపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఏఎన్ఎం లు, ఎంఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు పై ఆధారపడి ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. వైద్య అధికారులు స్వచ్ఛంద కార్యకర్తలు, యువత చేయి చేయి కలిపి క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మడకశిర ప్రాంతంను సోలార్ హబ్‌గా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం



– ఎమ్మెల్యే టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు

**మడకశిర, నవంబర్ 09,మనంన్యూస్:** మడకశిర ప్రాంతంను సోలార్ హబ్‌గా అభివృద్ధి చేయడం ఎన్డిఏ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, తిరుమలతిరుపతి దేవస్థానములు పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పెనుకొండ ఆర్డిఓ, సోలార్ ప్రాజెక్ట్ ఇంజనీర్ శివశంకర్ తదితరులు కలసి శనివారం మడకశిర మండలంలోని బుళ్లసముద్రం, హరేసముద్రం, మణురు ,కల్లుమరి, పంచాయతీ గ్రామాలకు సంబందించిన రైతుల భూములను పరిశీలించారు.అనంతరం వారు రైతులతో సమావేశమై చర్చించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర మండలంలోని 4పంచాయతీలలో పరిధిలో 10 వేల ఎకరాలలో సోలార్ పార్క్ ఏర్పాటు కోసం భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. సోలార్ పార్కు కోసం భూములు ఇచ్చిన రైతులకు సంవత్సరానికి ఎకరాకు రూ 31వేలుతో లీజుకు తీసుకోవడంతో పాటు,ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఐదు శాతం పెంపుతో భూములు ఇచ్చిన రైతులకు డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు.వర్షాలు లేక కరువుతో అల్లాడుతూ సమయానికి పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నలను ఆదుకోవాలని సదుద్దేశంతో ఈ ప్రాంత రైతుల సమస్యలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వివరించడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించి వారు సోలార్ పార్క్ ఏర్పాటు చేయడానికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే గుడిబండ మండలం, జమ్ములబండ వద్ద 6వేల ఎకరములు, మడకశిర మండలంలోని బుళ్ళసముద్రం, హారేసముద్రం, మణురు, కల్లుమర్రి ప్రాంతాల్లో 10వేలు ఎకరములు భూములను పరిశీలించామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర కుంచిటివక్కలిగ సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, రాష్ట్ర రైతు అధికారప్రతినిధి కెఎన్ పల్లి సురేష్, సోలార్ తహసీల్దార్ కరుణాకర్,మండల అధికారులు, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్చార్జిలు నాగరాజు, మాజీ సర్పంచ్ జైపాల్, రఘురాం, తదితరులు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారటి చైర్మన్‌గా టిసి వరుణ్ ఎంపికపట్ల హర్షం

– చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా



**మడకశిర, నవంబర్ 09,మనంన్యూస్:** అనంతపురము, హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటి చైర్మన్‌గా అనంతపురము జిల్లా జనసేన అధ్యక్షులు టీసీ వరుణ్ ఎంపికపట్ల మడకశిర నిజకవర్గం చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు, జనసేన నాయకుడు వెంకటేష్ గుప్తా తమ హర్షం వ్యక్తం చేసారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డిఏ కూటమి ఏర్పాటు అయిన తర్వాత నామినేటెడ్ పోస్టులు భర్తీ రెండవ విడతలో అనంతపురం జనసేన పార్టీ అధ్యక్షులు వరుణ్ కు అవకాశం కల్పిం చిందుకు సిఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటి చైర్మన్ వరుణ్‌కుశుభాకాంక్షలుతెలియజేసారు.ఈకార్యక్రమంలోచిరు, పవన్ అభిమా న సంఘం నాయకులు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 23న చెరువుల ఆయకట్టు సంఘం ఎన్నికలు

– తహసీల్దార్ కరుణాకర్



**మడకశిర, నవంబర్ 09,మనంన్యూస్:** మడకశిర ఇదే నెల 23న శనివారం నియోజకవర్గంలోని 5 మండలాల్లో కూడా చెరువు ఆయకట్టసంఘంఎన్నికలు నిర్వహించ నున్నట్లు మడకశిర తహసీల్దార్ కరుణాకర్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని5మండలాల్లో కలసి 47 చెరువులు ఉన్నంతన్నారు. చెరువుకట్ట కింద భూములు కలిగిన పట్టాదారు రైతులకు ఓటు హక్కు ఉంటుందన్నారు. ఇప్పటికే 47 చెరువులకు సంబంధించి ఆయకట్టు రైతుల జాబితాను సిద్ధం చేసేదానిలో భాగంగా రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు సిబ్బంది నిమగ్నలు అయ్యారన్నారు.గతంలోఉన్నఆయకట్టు సంఘాల ఓటర్ల జాబితాలో పట్టాదారు యజమానులు మరణించి ఉంటే వాటి స్థానంలో వారి కుటుంబ సభ్యులను కొత్త ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. మడకశిర మండలంలో12చెరువులు.అమరాపురం 14.గుడిబండ 9,అగళి 7.రొళ్ల చెరువులుమొత్తం47సిరువులఆయకట్ట చెరువులకు ఇదే నెల 23న ఎన్నికలు నిర్వహించనున్నట్లు,అదేవిదంగాఎన్నికలనోటిఫికేషన్‌విడుదలఅయిన వెంటనేరైతులకు తెలియజేయడంజరుగుతుందనితహసీల్దార్ కరుణాకర్ వివరించారు.

## గుడిబండ ప్రాంతంలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు భూములు పరిశీలన

– ఎమ్మెల్యే టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు





**గుడిబండ, నవంబర్ 09,మనంన్యూస్:** గుడిబండ మండలంలోని జమ్ములబండ పంచాయతీ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, సోలార్ ప్లాంట్ ప్లాంట్ ఇంజనీర్ శివశంకర్ తదితరులతో కలసి రైతుల భూములను పరిశీలించారు. జమ్ములబండ సమీపంలోని పట్టుపురుగుల పెంపక కేంద్రం పరిసర ప్రాంతాలను వారు రెవెన్యూ శాఖ వారి స్కెచ్ చిత్ర పటం ద్వారా రైతుల భూముల వివరాలను వీక్షించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంతం, కరువుకాటకాలకు నిలయమైన మడకశిర ప్రాంతం వరుస కరువుతో, చీడ పీడలతో కూలీల కొరతతో సతమతమవుతూ వ్యవసాయం చేస్తూ ప్రతి ఏటా రైతన్నలు నష్టపోయి సంక్షోభంలో ఉన్న రైతులకు స్థిరమైన ఆదాయాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి దృష్టికి తీసుకెళ్లి వివరించడంతో తమ విన్నపాన్ని ఆలకించిన సిఎం స్పందించడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనిలో భాగంగానే గుడిబండ మండలంలో 6వేల ఎకరా లతో సోలార్ ప్రాజెక్టును మంజూరు చేయడంతో శనివారం రైతుల భూములను పరిశీలించడం జరిగింద న్నారు.ఈ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం వల్ల కరువుకాటకాలతో తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న రైతులను ఆదు కోవడంతో పాటు, నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించడం జరుగు తుందన్నారు. ఏది ఏమైనను ఎన్నికల హామీలు అమలుకు ఎన్డిఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతు అధికారప్రతినిధి కెఎన్ పల్లి సురేష్,గుడిబండ ఇంచార్జి తహసీల్దార్ కరుణాకర్, డెప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్, సర్వేయర్,మండల రెవెన్యూ అధికారులు, టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప,ఎస్సీసెల్ మంజునాథ్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, క్లస్టర్ ఇంఛార్జి లక్ష్మీ నరసప్ప ,కార్యదర్శి ప్రకాష్ , నాయకులు లాయర్ శివకుమార్ ,కరియన్న రవి స్వామి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, నజీర్, రాజేంద్ర భోజరాజు, జై రామప్ప, డాక్టర్ కృష్ణమూర్తి,తదితరులు రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీకాలతోనే ఆరోగ్యం

నేడు అంతర్జాతీయ రోగనిరోధక దినోత్సవం - కిమ్స్ సవీర వైద్యులు మహేష్



**అనంతపురం నవంబర్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** పసిపిల్లల నుండి చిన్నారుల వరకు వారికి వచ్చిన జబ్బులపై, ఇతర సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదని,వారికి సకాలంలో టీకాలు వేయించాలని అనంతపురం కిమ్స్ సవీర హాస్పిటల్ పీడియాట్రీషన్ డాక్టర్.ఎ. మహేష్ పిలుపునిచ్చారు.ఆదివారం అంతర్జాతీయ రోగానిరోధక దినోత్సవం జరుగనుండడంతో ఆయన మాట్లాడుతూ వ్యాక్సిన్లు వేయించడం ద్వారా కావాల్సిన వ్యాధి నిరోధక శక్తిని పొందగలుగుతారన్నారు.. చిన్నపిల్లల్లో టీకాలు చాల కీలకమైన పాత్ర పోషిస్తా యన్నారు. రోగని రోధక శక్తి పెంచడానికి ఈ టీకాలు చాలా ఉపయోగ పడుతాయన్నారు. అయితే ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ఈ టీకాల పట్ల ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయ న్నారు.టీకాలు వేయడం ద్వారా చిన్నపిల్లలు బలహీనపడుతా రని, వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయన్నారు.అయితే టీకాలు వేయడం ద్వారా చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పోలియో, ఇతర అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు.ప్రజల్లో ఈ టీకాలగురించిఅవగాహన పెంచడానికి ప్రతి యేటా నవంబర్ 10న అంతర్జాతీయ రోగ నిరోధక దినోత్సవం, టీకాల దినం నిర్వహిస్తారన్నారు.. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రజలకు టీకాలపై అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతార న్నారు.ఈ సంవత్సరం టీకాలు అందరికీ అందాలి.” అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ టీకాలు రోగని రోధక శక్తిని పెంచడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టడం లో సహాయ పడతాయన్నారు.. పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయండి. మనం వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు, అది మనల్ని మాత్రమేకాకుండా మన చుట్టూ ఉన్న వ్యక్తులను కూడా రక్షిస్తుందన్నారు..ఈ టీకాల సహాయంతో అనేక ప్రాణాంతక అంటు వ్యాధుల ప్రాబల్యాన్ని, స్మాల్ పాక్స్‌ను తగ్గించగలి గామన్నారు.అంతేకాక ఈ ప్రపంచం నుండి పోలియోను నిర్మూలించే అంచున ఉన్నామన్నారు. టీకాలు వేసుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు.. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా చాలా వరకు వ్యాక్సిన్‌లను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. టీకాలను సాధారణ ప్రజలకు ఉపయోగించే ముందు వాటి భద్రత కోసం టీకాలు చాలా రకాలుగా పరీక్షించబడతా యన్నారు. నొప్పి, జ్వరం వంటి దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని, ఇవి కొన్ని రోజుల్లో తగ్గుతాయన్నారు. కానీ ఈ టీకాలు ప్రాణాంతక వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయ న్నారు.. పోలియో, క్షయ, కోరింత దగ్గు, ఇతర అంటు వ్యాధుల నుండి రక్షిస్తాయని, పిల్లలకి దగ్గు, జలుబు ఉంటే టీకాలు వేయడానికి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. సమాజం ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రతి బిడ్డకూ టీకాలు వేయించాలని డాక్టర్ మహేష్ కోరారు.

# ఆఖరి మజిలీకి దారేదీ...!

- ప్రతిపాదనలకే పరిమితమా...? - సీసీ రోడ్డు నిర్మిస్తాం - ఎంపీపీ



**ముదిగుబ్బ నవంబర్ 9, మనంన్యూస్ :** మనిషి ఎన్నాళ్ళు బతికినా చివరకు ఆఖరి మజిలీకి చేరుకోక తప్పదు. అయితే ఆఖరి మజిలీకి కష్టాలను కోర్చి వెళ్లాల్సిందే. దారి వెంబడి రాళ్లు, రప్పలు, గుంతలు, కంప చెట్లు దాటుకుని వెళ్లాల్సిందే. ఇదీ ముదిగుబ్బ మండల కేంద్రంలోని పాత ఊరులో ఎదుర్కొంటున్న ముస్లిం సోదరుల దుస్థితి. అనారోగ్యంతో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని తీసుకు వెళ్లేందుకు ముస్లిం సోదరులు నానా కష్టాలు పడుతున్నారు. పాత ఊరు నుండి సుమారు ఫర్లాంగు దూరంలో ఉన్న కబరస్థాన్ కు చేరుకోవాలంటే ఇబ్బం దులు తప్పడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ రహదారికి ఇరువైపులా కంపచెట్లు, రోడ్డు మధ్యలో రాళ్లు ఏర్పడి అడుగు తీసి అడుగు వేయాలంటే సాహసం చేయలేని దుస్థితి. దీనికోసం రహదారిని నిర్మించేందుకుఅప్పటి వైసిపి ప్రభుత్వానికి బాధితులు పలు మార్లు వినతులు ఇచ్చారు. ఇందుకు సంబం ధించి ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి గాను ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసి ఉంచారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల సిమెంటు రోడ్డు మంజూరు కాలేదు. దీంతో ఈ విషయాన్ని మండల కోఆప్షన్‌సభ్యుడుచిన్న బాలముని ముదిగుబ్బ మండల అధ్యక్షుడు గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్‌దృష్టికితీసుకువెళ్లారు. దీంతో ఎంపీపీ సాను కూలంగా స్పందించి కబ్రస్తాన్ కు సిమెంట్ రోడ్డు నిర్మాణానికిచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## మాజీ మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యేను కలిసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు







**పుట్టపర్తి నవంబర్ 9 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో జిల్లా కలెక్టర్ టియస్ చైతన్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్‌మానిటరింగ్‌కమిటీ సభ్యులు హిందూపురం ఎంపీ బి.కె పార్థసారథిని, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువులతో ఘన ంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారంపై తమ వంతు సహాయ సహకారాలు అందించి మాకు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎస్.శ్రీనివాసనాయక్,దేవరకొండఉమా శంకర్, రామాంజనప్ప, కృష్ణమూర్తి, గంగులయ్య, ఆరుద్ర శ్రీనివాస్, వీరనారాయణ పాల్గొన్నారు.

# వంద రూపాయల సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా

- టీడీపీ సభ్యత్వం ఉంటే కార్యకర్తలకు తగిన గుర్తింపు - సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి
- కార్యకర్తలకు టిడిపి శ్రీరామరక్ష - మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి



**పుట్టపర్తి నవంబర్ 09 మనంన్యూస్ :** దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టిడిపిలో క్రియాశీలక కార్యకర్తలను ఎల్లప్పుడూ తగిన గుర్తి ంపు వుంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంపై మాజీ మంత్రి పల్లె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియో జక వర్గం టిడిపికి కంచు కోటగా పేర్కొన్నారు.. ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. పల్లె సింధూర గెలుపు వెనక ప్రతి కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని, టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయి లో నమోదుచేసి పుట్టపర్తి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, వంద రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుం దని మాజీ మంత్రి పల్లె తెలిపారు. నియోజక వర్గంలోని టిడిపి కార్యకర్త లకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచిం చారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.





నియోజక వర్గంలో టిడిపి సభ్యత్వాన్ని వేగాంతం చేసిన వెంగళమ్మ చెరువు పెడబల్లి , పుట్టపర్తి మండల టిడిపి నాయకులను మాజీమంత్రి అభినందిం చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. తెలుగుదేశం పార్టీపై ప్రజలు నమ్మకం ఉంచి అతన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరి చారని అందిక అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు .పార్టీ సభ్యత్వాల్లో ఏమాత్రం వెనక పడకుండా పుట్టపర్తి నియోజక వర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో పుట్టపర్తి బుక్కపట్నం పుట్టపర్తి మున్సి పాలిటీ పరిధిలోని టీడీపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

తహసిల్దార్ రామనాథ్ రెడ్డి



**ఆమడగూరు, నవంబర్ 09 మనంన్యూస్ :** ఎన్నికల కమిషనర్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు మండలంలో శని ఆదివారాల్లో రెండు రోజుల పాటు ఓటర్లు నమోదుకు మండలంలోని ప్రతి పోలింగ్ బూతు వద్ద బూత్ స్థాయిఅధికారులుఓటర్‌నమోదు చేసుకుం టారని తహసిల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు.శనివారంమండలంలోని మహమ్మదాబాద్, కస ముద్రం, కొట్టు వారి పల్లి , పలుభూత్ లను తహసిల్దార్ రామనాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ 1-1-20025 నాటికి 18 సంవత్స రాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు నూతనంగా ఓటర్ నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. మం డలంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద భూత్ ఆఫీసర్లు ఓటర్ నమో చేయించు కుంటారని మండలంలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వ రరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సింగేపల్లి శ్రీ శివచిత్రలింగేశ్వర స్వామి ఉత్సవంలో సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



**గుడిబండ, నవంబర్ 09, మనంన్యూస్:** గుడిబండ మండలం, సింగేపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన శ్రీ శివ చిత్రలింగేశ్వర స్వామి ఉత్సవంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి పలుపోశారు. మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు, కాంట్రాక్టర్ బూదిపల్లి నాగభూషణ, వైసిపి నాయకుడు కృష్ణ మూర్తి, తదితరులు,యాదవ సోదర సోదరీ మణులు, భక్తులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో 'ప్రాచీన ఆలయాల వైభోగం'' పుస్తకావిష్కరణ...నేడే

- చరిత్రకారుడు మైనా స్వామి



**పుట్టపర్తి నవంబర్ 09 మనంన్యూస్** : శ్రీ సత్య సాయి జిల్లాలోని ప్రాచీన ఆలయాల చరిత్ర సంస్కృతి ప్రాచీన వైభవాన్ని నేటి తరానికి పరిచయం చేయడం కోసం 'ప్రాచీన ఆలయాల వైభోగం' అనే పుస్తకాన్ని పుట్టపర్తి సాయి ఆరామం లో ఆదివారం ఆవిష్కరించనున్నట్టు చరిత్రకారుడు మైనా స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రముఖ శైవ క్షేత్రమైన హేమావతి మొదలుకొని లేపాక్షి వీరభద్రాలయం, పెనుకొండలోని ప్రాచీన శివాలయాలు కాశీ విశ్వేశ్వర, అవిముక్తేశ్వర సన్నిధి,గోరంట్ల మాధవ రాయల గుడి, వానవోలు రంగనాథ స్వామి దేవాలయం, కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధి తదితర ఆలయాల గురించి తన పుస్తకంలో వివరించినట్టు ఆయన పేర్కొన్నారు.హిందూపురం ఎంపీ శ్రీ బీకే పార్థసారథి, సమాచార శాఖ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, దేవాదాయ శాఖ ఉప కమిషనర్ వి. శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన పోతున్నట్టు మైనా స్వామి వివరించారు. పుట్టపర్తి పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలుగుదేశం పార్టీ టిడిపి నాయకులు, కార్యకర్త లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- అడిషనల్ ఎస్పీకి మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఫిర్యాదు



**గోరంట్ల నవంబర్ 9 మనంన్యూస్** : మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డిపై మరియు వారి కుటుంబసభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్న తెలుగుదేశం పార్టీ టిడిపి నాయకులు కార్యకర్త లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీకి అసభ్యకరమైన పోస్టులకు సంబ ంధించిన ఆధారాలతో మాజీ మంత్రి , శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు కే.వి. ఉషాశ్రీచరణ్ గోరంట్ల మండల వైయస్ ఆర్సీపీ నాయకులతో కలసి ఫిర్యాదు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో గంపల రమణారెడ్డి(బాబు),మాజీఎంపీపీఫక్రుద్దీన్,మండలకన్వీనర్వీరనారా యణరెడ్డి, అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతులరామకృష్ణారెడ్డి, నారసింపల్లి రఘురామిరెడ్డి, సర్పంచ్ వాసుదేవ నాయక్, మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వెంకట రెడ్డి తదితర వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

**ఉరవకొండ, నవంబర్ 09, మనంన్యూస్:** రాష్ట్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది చాలా సమస్యలతో సతమతమవుతున్నారని వారికి రావాల్సిన ఆర్థిక రాయితీలను సకాలంలో అందక మానసికంగా శారీరకంగా పలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వారిని ఆర్థికపరంగా ఆదుకోవాల్సిన ఆవశ్యకత రాష్ట్ర ప్రభుత్వం పైన ఎంతైనా కలదని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బత్తుల కోదండరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి డి మహేశ్వర్ రెడ్డి, సహాయ కార్యదర్శి సాంబశివుడు శనివారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న వివిధ కేడర్లకు చెందిన ఉద్యోగస్తులు అనారోగరీత్యా వివిధ కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా వందలాదిమంది మరణించడం జరిగిందని దాదాపు 20 సంవత్సరాల పాటు ప్రజలకు వైద్య సేవలు అందించిన వారి కుటుంబాలు ఉద్యోగి మరణించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఆదుకోకపోతే మరణించిన వారి కుటుంబాలు వీధుల పాలవుతాయని వారు పేర్కొన్నారు గత ప్రభుత్వం కేవలం మరణించిన ఉద్యోగికి తమ ఒత్తిడి మేరకు తమ అసోసియేషన్ రాష్ట్ర శాఖ కమిటీ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎంపీ కృష్ణ బాబు గారిని మరియు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీమతి పద్మావతిని కలిసి వినతిపత్రం ఇచ్చి ఒత్తిడి ముఖ్య మంత్రి ద్వారా చెప్పించిన తదనంతరం మరణించిన కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక మరణించిన ఉద్యోగి కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు తమ రాష్ట్ర శాఖ కమిటీ విజ్ఞప్తి మేరకు అందజేయడం జరిగిందని కేవలం కుటుంబానికి రెండు లక్షల రూపాయలు మాత్రమే గత ప్రభుత్వం



ఇచ్చి చేతులు దులుపుకోవడం చాలా దారుణం అన్నారు ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర వస్తువుల తోపాటు ఇంటి అద్యగృహాల బాడుగలు నెల నెల విపరీతంగా పెరిగిపోవడంతో వారి జీవనోపాధికై వైద్య ఆరోగ్య శాఖలో మరణించిన ప్రతి ఒక్క కుటుంబానికి కనీసం 20 లక్షల రూపాయలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క కుటుంబాన్ని మరణించిన కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలను సకాలంలో ఆదు కోవాలని కోదండరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఒక వినతిపత్రాన్ని ఫాక్స్ ద్వారా పంపినట్లు ఆయన చెప్పారు వైద్యారోగ్య శాఖలో గత ఎన్నికలకు ముందు వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎంపీ కృష్ణ బాబు ఇచ్చిన డిప్టేషన్ల రద్దు జీవోను అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తుంగలో తొక్కి డబ్బుకు ఆశపడి అనంతపురంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో దాదాపు 50 మంది కి చెందిన వివిధ కేడర్ల ఉద్యోగులు సంవత్సరాల తరబడి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలోని హెడ్ క్వార్టర్స్ లోనే తిష్ట వేసుకొని కూర్చున్నారని వారు పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతా లలో ప్రతి ఒక్కరూ నెలకు లక్షలాది రూపాయలు జీతం తీసుకుంటూ వారు పనిచేసే చోట ఉద్యోగం చేయకుండా ఉద్యోగ సంఘం పేరిట బ్రోకర్లుగా తయారైన కొందరు నాయకుల ద్వారా జిల్లా వైద్య శాఖ ఆరోగ్య శాఖ అధికారి గారికి ముడుపులు అప్పజెప్పి ఒక్కొక్క టిప్ స్టేషన్ చేసిన వ్యక్తి ద్వారా లక్ష రూపాయలు వసూలు చేసి పబ్బం కడుపుకోవడం సమంజసమేనా అని వారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలు అందించకుండా అక్కడ వారు ఎఫ్ఆర్ఎస్ వేయకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో టైంపాస్ కు ఎఫ్ ఆర్ ఎస్ వేస్తూ డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత శాఖ అధికారులను మోసపుచ్చుతో జిల్లా అధికారులు ఉద్యోగులను తమ ఇంటి అవసరాలకు డ్రైవర్గాను, అటెండర్లు గాను వాడుకోవడం చాలా దారుణం అన్నారు. ఈ విష యాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు దృష్టికి కోదండరాంరెడ్డి తమ అధ్యక్షుడు ఫోన్ ద్వారా తీసుకెళ్లడం జరిగిందన్నారు. సమస్యను పరిష్కరించాలని కోదండరామిరెడ్డి కృష్ణ బాబును వేడుకోవడం జరిగిందన్నారు కొందరు బ్రోకర్లు రికగ్నైజ్డ్ అసోసియేషన్ ముసుగులో ఉద్యోగ సంఘం ద్వారా డబ్బులు వసూలు చేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఇచ్చామంటూ 50 మంది డిప్ట టేషన్ల వ్యవహారంలో డిఎం నుండి హెచ్ ఓ గారికి ఒక రూపాయి ఇవ్వకపోయినా ఇచ్చామంటూ ఈ వ్యవహారంలో చాలా మోసాలు జరిగిన విషయాన్ని కోదండరామిరెడ్డి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారన్నారు. అలాగే అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గారికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం పైన దృష్టి పెట్టి ఆర్డీవో సమగ్రవిచారణజరిపేటట్లుజిల్లాటీబి కార్యాలయం లోనూ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్ నివాసంలోనూ నిధుల దుర్వినియోగంపై తక్షణమే విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజా పోరు

- నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల - తక్కువ వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికుల వెతలు - ధరలను తగ్గించండి సిపిఎం

**అనంతపురం,కలెక్టరేట్ నవంబర్ 9 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకుల ధరల నియంత్రణలో విఫలమైందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సావిత్రి, ఒకటవ నగర కమిటీ కార్యదర్శి రామిరెడ్డి దుయ్యబట్టారు. శనివారం ప్రజా పోరు కార్యక్రమం 49వ డివిజన్ పరిధిలో నిర్వహిం చారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజా సమస్యలపై 49 వ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ నగర్, ముత్యాలమ్మ కాలనీ, ఆర్కే నగర్ ,ఎస్ సి కాలనీ, సిపిఎం కాలనీ, గౌరవ గార్డెన్లో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచార క్యాంపెయిన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న ప్రభుత్వం ధరలను అరికట్టడంలో విఫలం చెందినదని విమర్శించారు. చదువుకున్న యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు లేక కాంట్రాక్ట్ కార్మికులుగా తక్కువ వేతనాలతో జీవిస్తున్నారని వారికి చదువు తగ్గట్టుగా ఉపాధి దొరకడం లేదని తెలిపారు. మహిళలు ,పిల్లలు, దళితులపై నిత్యం అత్యాచారాలు జరుగుతున్న ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదని తెలిపారు. అధికారంలోకి రాకముందు




విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ట్రూ ఆఫ్ చార్జీలు, అదనపు చార్జీల పేరుతో కరెంటు చార్జీలను పెంచిందని, ఇప్పుడు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల నుండి డబ్బులు గుంజడానికి ప్రయత్నిస్తుందని ప్రజలకు వివరించారు. ఇందిరా గాంధీ నగర్ ఏర్పడినప్పుడు వేసిన కరెంటు తీగలు తెగి ప్రజల యొక్క ప్రాణాలకు ముప్పుగా ఉందని అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ఫలితం లేదని తెలిపారు.గత వేసవికాలంలో అధికలోడుతో విద్యుత్ తీగలు తెగిపోయి ప్రజల పైన ఇండ్ల పైన పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డి త్రీ ఆఫీస్ దగ్గర ధర్నా చేయగా అప్పటికప్పుడు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. కానీ దానికి ఇంతవరకు కరెంటు తీగలు తగిలించడం లో జాప్యం చేస్తున్నారని ప్రజలు సిపిఎం పార్టీ నాయకులకు తెలిపారు. అదే విధంగా ఇందిరానగర్ లోని మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి వాహనాలు ,ప్రజలు నడవడానికి ఇబ్బంది పడుతున్నారని కావున మెయిన్ రోడ్డు ను బాగు చేయాలని కోరారు. అదేవిధంగా రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని గతంలో లాగా ప్రభుత్వ వాహనంలో ఇంటి దగ్గరికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరారు. ఇందిరా నగర్ నుండి హెచ్ ఎల్ సి కాలనీ పోవు బ్రిడ్జి సైడ్ వాల్ పాడై పోయిందని ఇక్కడ నిత్యం పిల్లలు స్కూలుకు పోతుంటారని కెనాల్ లో నీరు వదిలినప్పుడు పిల్లల ప్రాణాలకు ముప్పు ఉందని కావున అధికారులు సైడ్ వాల్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటనారాయణ, ప్రకాష్ నగర నాయకులు నూరుల్లా, మసూద్, ఎన్టీఆర్ సీన, వెంకటేష్, ప్రసాద్,డేవిడ్ పాల రాము, మా భాష ఐద్వా నాయకురాలు చంద్రిక, పర్యాది, సునంద, రేణుక, శాఖ సభ్యులు ఇస్మాయిల్, చాంద్ ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల కార్డన్ సెర్చ్ నిర్వహించిన సీఐ కౌలుట్లయ్య

**సింగనమల నవంబర్ 9 మనంన్యూస్ :** సింగనమల మండలం లోలూరు గ్రామంలో పోలీసులు శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో గార్లదిన్నె ఎస్ఐ గౌస్ ,నార్పల ఎస్ఐ సాగర్ తమ సిబ్బందితో కలిసి అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఘర్షణల జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.



## నేటి నుండి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు

వేలాదిగా తరలి వచ్చి స్వామివారి కృపను గైకొనండి




**బెలుగుప్ప నవంబర్ 9 మనంన్యూస్** : నేటి నుండి వినాయక దేవాలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు మరియు కార్యనిర్వాహకులు తెలిపారు. 10 వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు అష్ట ద్రవ్య మహాగణపతి హోమం, వాస్తు పూజ సాయంత్రం 4 గంటలకు వాస్తుబలి ,వాస్తు హోమం 11వ తేదీ సోమవారం ఉదయం 7గంటలకు మహాగణపతి హోమం ,మృత్యుంజయ హోమం, లక్ష్మీ వినాయక హోమం, మహా సుదర్శన హోమం , 4 గంటలకు గాయత్రీ హోమం , 7 గంటలకు భగవతి పూజ, దీపారాధన 12 వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటలకు 108 కొబ్బరికాయల హోమం, 10 గంటలకు సరస్వతీ పూజ 4 గంటలకు శత్రు దోష నివారణ పూజ, దీపారాధన 13 వ తేదీ బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ట , అదేవిధంగా ఉదయం 6 గంటలకు గణపతి హోమం, 9-45 గంటలకు విశేష పూజలు, ధ్వజస్తంభ ప్రతిష్ట 12 గంటలకు మహా మంగళ హారతి కార్యక్రమాలు నాతో ముగుస్తుం దన్నారు.

## నేడు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశం



**అమడుగూరు నవంబర్ 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని స్థానిక శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో నేడు అనగా ఆదివారం నాడు ఉదయం 11 గంటలకి పుట్టపర్తి శాసనసభ్యురాలు శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మరియు పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి టిడిపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నట్లు మండల పార్టీ కన్వీనర్ గోపాల్ రెడ్డి తెలిపారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలకు అవగాహన సదస్సు కల్పించేందుకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు మండలంలోని మాజీ జెడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు బూత్ కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లాలో 42 మంది హెడ్ కానిస్టేబుళ్ల బదిలీ

**పుట్టపర్తి నవంబర్09 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుళ్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రత్న ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో హెడ్ కానిస్టేబుళ్ల బదిలీల్లో కొందరికి నిర్దేశిత కాల పరిమితి పూర్తయిన వారు ఉన్నారు. ఆయా పోలీస్ స్టేషనల్లోపనిచేస్తూబదిలీఅయినవారినిరిలీవ్‌చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ విలేకరి మృతి

**పెనుకొండ నవంబర్ 9 మనంన్యూస్ :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడి ఓ మాజీ విలేఖరి మృతి చెందిన సంఘటన పెనుకొండ మండల పరిధిలో చోటుచేసుకుంది. పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకుపెనుకొండ పట్టణానికి చెందిన విజయ్ కుమార్(35), నందికేశవరెడ్డి లు ద్విచక్ర వాహనంలో సోమందేపల్లి నుంచి పెనుకొండకు వస్తున్నారు. మార్గం మధ్యలో ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ సమీపంలో పంపు హౌస్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విజయ్ కుమార్ తీవ్ర గాయాలతోఅక్కడికక్కడేమృతిచెందాడు. నందికేశవరెడ్డితీవ్రగాయాలపాల య్యాడు. క్షతగాత్రున్ని 108 వాహనంలో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడువిజయ్ కుమార్ గతంలో ఓ దినపత్రిక విలేకరిగా పనిచేశారు. ప్రస్తుతంకంప్యూటర్లు రిపేరు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతునికి భార్య,కుమారుడుఉన్నారు. పోలీసులుకేసునమోదుచేసుకునిదర్యాప్తు చేపట్టారు.





## అహుడా ఛైర్మన్ టిసి వరుణ్‌కు,ఆర్టీసీ రీజినల్ ఛైర్మెన్ పూలనాగరాజుకు శుభాకాంక్షలు

- పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తల కష్టానికి తగిన గుర్తింపు - అహుడాకు వన్నె తీసుకుని రావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్ష



**పుట్టపర్తి నవంబర్ 09 మనంన్యూస్ :** అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ స్థానాన్ని దక్కించుకున్న టీసీ వరుణ్‌కు , ఆర్టీసీ రీజినల్ చెర్మెన్ పదవి దక్కించుకున్న వాల్మీకి నేత పూల నాగరాజు కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కూటమి ప్రభుత్వం ఏపీలో 59 మందికి నామినేటెడ్ పదవులను ప్రకటించింది. ఇందులో అనంత పురం ఉమ్మడి జిల్లాకు చెందిన జన సేన అధ్యక్షుడు టీసీ వరణ్ కు అహుడా ఛైర్మన్ ,కడప ఆర్టీసీ రీజనల్ ఛైర్మెన్ గా వాల్మీకి వర్గానికి చెందిన పూల నాగరాజు కు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ బాబు కి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేస్తూ.. ప్రజల పక్షాన నిలబడిన వరుణ్ కు ,పూల నాగరాజుకు కూటమి ప్రభుత్వం లో మంచి గుర్తింపు దక్కిందన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపుకు ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. మంచి మనిషి, ప్రజల పక్షాన నిలబడే తత్వం ఉన్న వరుణ్ అహుడా పదవికి వన్నె తెచ్చే విధంగా పని చేస్తారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. రాయదుర్గం ప్రాంతానికి చెందిన వాల్మీకి నాయకుడు జడ్పీ మాజీ ఛైర్మన్ పూల నాగరాజుకు ఆర్టీసీ రీజనల్ ఛైర్మెన్ పదవి రావడంపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న పూల నాగ రాజు సేవల్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఎంతో గుర్తించి ఈ పదవి



ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్య మంత్రి చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి పొందిన పూల నాగరాజు ఆర్టీసీకి మెరుగైన సేవలు అందించి ఓటమి ప్రభుత్వానికి తగిన గుర్తింపు తీసుకొచ్చి ప్రజల మన్నులు పొందాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## శీతాకాలం సీజన్‌లో దొరికే పండ్లలో సీతాఫలం ముఖ్యమైంది

- సీతాఫలం.. ప్రయోజనాలు అనేకం.. తినండి...ఇంకెందుకు ఆలస్యం
- సహజంగా పండిన సీతాఫలాలు తియ్యగా, మధురమైన రుచితో అధ్భుతంగా ఉంటాయి
- సీతాఫలం రుచికే కాదు..ఆరోగ్యపరంగా బోలెడు ప్రయోజనాలు...ఆ ప్రయోజనాలేంటో... "మనంలో తెలుసుకుందాం



**గోరంట్ల నవంబర్ 9 మనంన్యూస్ :** చలికాలం వచ్చిందంటే సీతాఫలం పండ్లు చాలా కనిపిస్తాయి. వీటిని తింటే అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ సీజనల్ ఫ్రూట్?ని కచ్చితంగా తినాలి. సీతాఫలం ప్రయోజనాలు మీకు గుర్తుండే ఉంటుంది.. చిన్నప్పుడు సీతాఫలం పండ్ల కోసం అడవిలోకి వెళ్లేవాళ్లం. ఊరికి చివరన చెట్లు ఉన్నాయని తెలిస్తే..ఓసంచితీసుకుని వెంపర్లాడుతూ వెతికే వాళ్ళం. ఇక ఆ పండ్లు దొరికితే ఆ ఆనందమే వేరు.. తింటే ఆ రుచే వేరు. చలికాలం వచ్చిందంటే.. సీతాఫలం పండ్లకు అంత డిమాండ్ ఉంటుంది మరి వీటితో ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలానే ఉంటాయి. నిజానికి సీజనల్ పండ్లు తింటే.. చాలా రోగాలను దూరం చేసుకోవచ్చు. సీతాఫలంతో ఎలాంటి లాభాలు ఉన్నాయో" మనం లో తెలుసుకుందాం సీతాఫలం పండులో శరీరానికి అవసరమైన వివిధ రకాల పోషకాలు ఉంటాయి. ఇందులో ముఖ్యంగా విటమిన్ బి, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరానికి రకరకాల ప్రయో జనాలను అందిస్తాయి. అధిక ఆక్సీకరణ ఒత్తిడి క్యాన్సర్, గుండె సమస్యల వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది. సీతాఫలంలో కౌరినోయిక్ యాసిడ్, విటమిన్ సి ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండులో పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటుంది. అవి రక్తనాళాలలో ఉంటాయి. అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కాకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయ పడుతుంది. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గి స్తుంది. పక్షవాతంవంటి వ్యాధులను నివారిస్తుంది. సీతాఫలంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకం, అతిసారం వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ఈ పండులోని ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణాశయాన్ని మంట వంటి వ్యాధుల నుంచి కాపాడి శరీరానికి శక్తిని అందిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయి అనవసరంగా పెరిగితే, అది ఆరోగ్యానికి హానికరం. సమతుల్య కొలెస్ట్రాల్ స్థాయిని నిర్వహించడంలో సీతాఫలం సహాయపడుతుంది. ఇందులో విటమిన్ నియాసిన్ ఉంటుంది. నియాసిన్ విటమిన్ వినియోగం కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు నుండి



రక్షించడంలో సహాయపడుతుంది. ఈ పండ్లు రక్తహీనతను నివారిస్తాయి. ఫోలేట్ లోపం వల్ల కూడా రక్తహీనత రావచ్చు. ఫోలేట్-రిచ్ ఫుడ్ తీసుకోవడం ఫోలేట్ లోపం, రక్తహీనత ప్రమాదాన్ని నివారించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. వైద్యులు ప్రకారం, సీతాఫలంలో విటమిన్‌సి ఉంటుంది. ఇది ఇనుమును గ్రహించడంలో సహాయపడుతుంది. మీరు మీ ఆహారంలో ఇతర ఆహార పదార్థాలతో పాటు సీతాఫలం చేర్చుకుంటే, ఇతర ఆహార పదార్థాల నుండి ఇనుమును శరీరం గ్రహించడంలో సహాయపడుతుంది. ఆస్తమాతో బాధపడేవారు సీతాఫలం తింటే కొంత ఉపశమనం లభిస్తుంది. ఇది అద్భుతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగిన పండు. శాస్త్రీయ అధ్యయనం ప్రకారం, శోథ నిరోధక చర్య ఆస్తమా ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## సొంతనిధులతో రహదారిలో ముళ్లపొదలు తొలగింపు

**హిందూపురం రూరల్ నవంబర్ 9 మనంన్యూస్:** హిందూపూర్ రూరల్ కిరికెర పంచాయతీలో గల కిరికెరగేట్ సమీపంలో ఓ రహదారి ఇరుపక్కల ముళ్లపొదలు, పిచ్చి మొక్కల పెరిగి రాకపోకలకు అంతరాయం కలిగిస్తుండేది. రహదారికి ఇరు వైపుల ఉన్న ముళ్లపొదలుతొలగించి రాకపోకలకు సౌకర్యం కల్పించాలని పలుమార్లు పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదని వెంకట రాముడు అనే వ్యక్తి పేర్కొన్నారు,ఈ సమస్య మాజీ సర్పంచ్ రాము దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి శనివారం తన సొంత నిధులతో జెసిబి



యంత్రం ద్వారా రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు పిచ్చి మొక్కలు తొలగించి రాకపోకలు సునయంగా జరిగే విధంగా సహకరించారు, వెంకటరాముడుతో పాటు ఆ ప్రాంత ప్రజలు మాజీ సర్పంచ్ రాముకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాము మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వైసిపికి చెందిన మహిళ సర్పంచ్ ఆమె భర్త పంచాయతీ అభివృద్ధి కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదన్నారు, గతంలో ఇష్ట రాజ్యాంగ ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు, పంచాయతీ అభివృద్ధిగానికనీస మౌలిక సతపాయలు కల్పించడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు, 2014-19మధ్యలోఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో తాను సర్పంచ్ గా ఉంటూ దాదాపు 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలకే 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ నిర్మాణాలు చేపడుతున్నా మ తెలిపారు.

# కంది పంటకు వ్యాపిస్తున్న పురుగుతో జాగ్రత్త





**రామగిరి, నవంబర్ 9 మనంన్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో కంది పంటకు ప్రమాదకర పురుగు వ్యాపించిందని.. దీని వలన పంట దెబ్బతింటుందని. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామ సమీపంలోని సొంత వ్యవసాయక్షేత్రంలో సాగు చేస్తున్న కంది పంటను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అసలు కంది పంటకు ఏ పురుగు ఆశించింది.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగావ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ

- రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇవ్వాలి
- వ్యవసాయ శాఖ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- వెంకటాపురంలోని వ్యవసాయక్షేత్రంలో కంది పంటను పరిశీలించిన పరిటాలసునీత

కంది పంటకు ప్రస్తుతం మరూక అనే మచ్చల పురుగు వ్యాపించిందని.. దీని వలన పంట దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీనికి సకాలంలో ఎమామెక్టిన్ బెంజోట్ ఒక లీటర్ నీటికి ఒక గ్రాము, డెల్టామెత్రిమ్ ఒక లీటర్ నీటికి ఒక ఎంఎల్ మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూరాప్తాడు నియోజకవర్గంలో 25వేల ఎకరాల వరకు కంది పంట సాగు చేశారని, పురుగు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పొలాలను పరిశీలించి.. రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పురుగు నివారణకు రైతులు ఇష్టం వచ్చిన మందులతో పిచికారి చేసి మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు సకాలంలో తగిన సూచనలు చేయాలని ఆమె ఆదేశించారు.

# 16న మాదిగల ఆత్మీయ సదస్సు

**అనంతపురం, నవంబర్ 9 మనంన్యూస్** : నగరంలోని లలిత కళా పరిషత్తులో ఈనెల 16న ఉదయం 10 గంటలకు అనంతపురం ఉమ్మడి జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శనివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బండారు శంకర్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంట్ ఆధారంగా త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కోణంలోనే ఈనెల 7న ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన దళిత మంత్రుల ఎమ్మెల్యేల సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, త్వరలోనే ఒక కమిషన్ నియమించి నెలలోనే నివేదిక తెప్పించి, వర్గీకరణను జిల్లా యూనిట్‌గా అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గతంలోనే ఎస్సీ



రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడుకు ఉందని, ప్రస్తుతం ఆయనే మళ్ళీ ముఖ్యమంత్రిగా ఉన్నందుకు ఆయన ఆధ్వర్యంలో మాదిగ మాల రెల్లి తదితర ఎస్సీ ఉప కులాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేపీ నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యలమకూరు అశోక్, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు బండారు నాగేంద్ర, హనుమంతరావు, జిల్లా కార్యదర్శి సురేంద్ర, సురేష్, బాల నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సాగర్

**ఆయన చేతుల్లో లాఠీ, ఒంటి మీద యనిఫామ్ ఉండాలి - మండల ప్రజలతో సూపర్ పోలీసు అనిపించుకుంటున్న ఎస్ఐ సాగర్**



**నార్పల నవంబర్ 9 మనంన్యూస్ :** నార్పల మండలానికి ఎంతో మంది ఎస్ఐలు వస్తూంటారు, పోతుంటారు. కాని ప్రస్తుతం ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న సాగర్ ఉదయం నిద్రలేవగానే మండలంలో పర్యటస్తాడు. నార్పల సబ్ స్టేషన్ వద్ద వాహ నాలను తనిఖీలు హెల్మెట్లు తప్ప నిసరిగా ధరించాలని వాహనదారులకు తెలియజేస్తారు. విధులు పట్ల అంకిత భావం, నిజాయితీగా వ్యవహరిస్తూ ముందుకెళ్లుతున్నాడు. ఉన్నతాధికారుల సూచనల మేరకు గ్రామాల్లో వర్గ కక్ష్యలు, ఘర్షణల వల్ల జరిగే ఆనార్థలను ప్రజలకు అవగాహన కల్పించి శాంతియుత వాతావరణం నెలకొల్పి పోలీసుల పట్ల..ప్రజల్లో భయందోళన పోగొట్టి వారిలో విశ్వాసం కల్పిస్తున్నాడు. ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ధైర్యంతో ముందడుగు వేయడం, శాంతి భద్రతలు కాపాడటంలో పగలు రాత్రి తేడా లేకుండా విధులు పట్ల అతనికి ఉన్న అంకిత భావానికి అద్దం పడుతుంది.. దొంగతనాల నియంత్రణే లక్ష్యం..మండల కేంద్రంలోని క్రాసింగ్ సమీపంలో ఉన్న పాలిటెక్నిక్‌కళాశాల వద్ద ఓ మహిళ, నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారన్నసమచారం మేరకు వెంటనే ఎస్ఐ సాగర్ సిబ్బందితో వెళ్లగా పారిపోయేందుకు యత్నించారన్నారు. వెంబడించి అనంతపురానికి చెందిన బోయ చిన్నబాబు, బోయసాయిప్రేమ, అనంతపురం కక్కలపల్లి కాలనీకి చెందిన సాకే చిన్న, గార్లదిన్నెమండలం కల్లూరుకు చెందిన ఎరికల అంజలి, తాటిచెర్లకు చెందిన గొర్ల శంకరు అదుపులోకి తసుకున్నట్లు తెలిపారు. నిందితులను విచారింగా జల్సాలకు అలవాటుపడిన వీరు అనంతపురం పరిసర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడటం, నిర్మానుష్యప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లడం, ఆటోల సామాన్లను దొంగలించడం,గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లడంతోపాటు చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నట్లుఒప్పుకున్నారన్నారు. ఇందులో భాగంగానే అక్టోబర్ నెల 18న ఎటిఎం చోరీకి యత్నించారన్నారు. నిందితుల నుంచి ఒక ఆటో, ఐదు ద్విచక్ర వాహనాలు, చోరీలకు ఉపయోగించే పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలి

**ఆర్డీవో మహేష్**



**ధర్మవరం నవంబర్ 09 మనంన్యూస్** : నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును పొందాలని ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి మహేష్ పేర్కొన్నారు.సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్,రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆర్డీవోతో పాటు ధర్మవరం ఇన్చార్జి ఎమ్మార్వో సురేష్ బాబు కూడా ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. తదుపరి పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదుకు వచ్చిన వారికి తగిన సూచనలు అందించారు.జాగ్రత్తగా ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. నియోజకవర్గంలోని 295 పోలింగ్ బూత్ నమోదు కేంద్రాలలో శనివారం 127 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో నియోజకవర్గ వ్యాప్తంగా ఫారం-6 కు60, ఫారం-7 కు 22, ఫారం-8 కు 45 వెరసి 127 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ధర్మవరం ఇన్చార్జి ఎమ్మార్వో సురేష్ బాబు, ఎన్నికల డి.టి. ఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కటిక జయరాం



**అనంతపురం, నవంబర్ 9 మనంన్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులుగా కటిక జయరాంను ఎంపిక చేశారు. కడపలో శుక్రవారం జరిగిన రాయలసీమ ప్రాంతీయ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జీ, సహాయ కార్యదర్శి ఎండీ జుల్ఫిఖర్ అలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పామర్తి రంగారావు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా అడహక్ కార్యవర్గ కమిటీనిఏర్పాటు చేస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారు. జిల్లా అధ్యక్షులుగా కటిక జయరాం, ప్రధాన కార్యదర్శిగా ముడే బొజ్జానాయక్, ఉపాధ్యక్షులుగా గంటుముక్కలకృష్ణ,కోశాధికారిగాశ్రీనివాసులు,జాయింట్‌సెక్రటరీగా ఇబ్రహీం, ప్రచార కార్యదర్శిగా రమేశ్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వర్లు, వెంకట రమణప్ప, ముత్యాలమ్మ, మల్లికార్జునలను ఎంపిక చేశారు.

# సేవా భావంతో ఎస్ఐ అన్నదానం

**చెన్నేకొత్తపల్లి నవంబర్ 9 మనంన్యూస్ :** గర్భిణీలకు అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై సత్యనారాయణ శనివారం చేపట్టారు, ఎన్ఎస్ గేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల నిమిత్తం, హాజరైన గర్భిణీ స్త్రీలకు ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో భోజన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎస్ఐమాట్లాడుతూ సేవ భావంతో ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు. యువతఆడంబరాలవైపు కాకుండా, సేవాభావం వైపు మొగ్గుచూపితే భవిష్యత్తులోమరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైసత్యనారాయణ తో పాటు సికె పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

